విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ అంశములపై నిర్ణయము కొరకు

**ది.23-12-2010 న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.**

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ, తేది: 21-12-2010. విజయవాడ నగరపాలక సంస్థ.

1/84- ది.24-11-2010 న జరిగిన తీర్మానములను ధృవపరచుట గురించి.

2/85- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-3 పరిధిలో 9వ డివిజన్‌లో మేజరు రోడ్డు అయిన హైస్కూల్ రోడ్డు నందు జిల్లా పరిషత్ హైస్కూల్, మున్సిపల్ కార్పోరేషన్ ఇండోర్ స్టేడియం, పటమట రైతు బజారులు కలవు. ఇటీవల కాలములో కురిసిన వర్షములు మరియు తుఫానుల వలన ఈ రోడ్డు పూర్తిగా పాడైనది. కావున ఈ రోడ్డు మార్గములలో ప్రయాణించు పాదచారులకు, వాహనములకు మరియు విద్యార్థులకు తీవ్ర అసౌకర్యము కలుగుచున్నది. ఈ విషయమును దృష్టిలో పెట్టుకొని ఈ రోడ్డు రిపేరు చేయుటకు రూ.27,93,000/- అంచనాలు తయారు చేయబడినవి. ఈ అంచనా మొత్తమునకు బడ్జెట్ ఎస్టిమేట్ 2010-2011, స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.1/344, ది.03-03-2010 యందు "లింకు రోడ్డు, పారలల్ రోడ్డు, స్లిప్ రోడ్డు, మరియు బి.టి. రోడ్ల నిర్మాణము క్రింద రూ.905.00 లక్షలు (04 A క్యాపిటల్ ఖర్చు, పేజి నెం.66) ప్రొవిజను ఆమోదము పొందియున్నది.

కావున సదరు 9వ డివిజన్‌లో గల మేజరు హైస్కూల్ రోడ్డు నందు M.G. రోడ్డు నుండి పంట కాలువ జంక్షను వరకు హాట్ మిక్స్ పద్ధతిలో బి.టి. రోడ్డు వేయుటకు తయారు చేయబడిన అంచనాలు రూ.27,93,000/-లను ఆమోదించుటకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.EE3-165072/2010).

3/86 - శ్రీ మేకా శివప్రసాదరెడ్డి మరియు శ్రీ యం.శ్రీనివాసరెడ్డి వారి యొక్క దరఖాస్తు తేది: 16-4-2010 నందు హోల్‌సేల్ ఫ్లవర్ మార్కెట్టు, షాపు నెం.76 నందు వారు మరియు శ్రీ యం.డి.అప్సర్ బాషా (ఆసిఫ్ బాషా) గారు కలసి జాయింటుగా పూల వ్యాపారము చేయుచున్నామనియూ, కానీ శ్రీ యం.డి.ఆప్సర్ బాషా (ఆసిఫ్ బాషా) గారు కొన్ని అనారోగ్య కారణముల వలన వ్యాపారము నుండి వైదొలగి సదరు షాపును తమకు దఖలు పరచినారనియూ కనుక నగరపాలక సంస్థ రికార్డులలో తమ పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు. శ్రీ మేకా శివప్రసాద రెడ్డి మరియు శ్రీ యం.శ్రీనివాస రెడ్డి గార్లు తమ యొక్క దరఖాస్తు తేది: 16-4-2010 నందు సదరు షాపు నెం.76ను శ్రీ మేకా శివప్రసాదరెడ్డి మరియు శ్రీ యం.శ్రీనివాస రెడ్డి గార్ల పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.387 తేది: 8-2-2001 ననుసరించి శ్రీ మేకా శివప్రసాదరెడ్డి మరియు శ్రీ యం. శ్రీనివాసరెడ్డి గార్లు వారి పేరు మార్పు నిమిత్తము నెలసరి అద్దె రూ.1,195/-లు చొప్పున 1. మ్యుటేషన్ ఫీజుగా 18 నెలల అద్దె మరియు 6 నెలల సెక్యూరిటీ డిపాజిట్టు నిమిత్తం రూ.21,504/- + 7,176/-లు = 28,680/-లు, డి.డి. నెంబరు: 623562, తేది: 16-4-2010; డి.డి. నెంబరు: 628368, తేది: 14-6-2010 ద్వారా చెల్లించినారు (బి.ఏ. నెంబరు: 205,

తేది: 19-5-2010), 2. పార్టనర్ షిప్ డిడ్, 3. రిటైరింగ్ పార్టనర్ వద్ద నుండి అంగీకార పత్రమును యిచ్చియున్నారు.

దరఖాస్తుదార్లు శ్రీ మేకా శివప్రసాదరెడ్డి మరియు శ్రీ యం. శ్రీనివాస రెడ్డి గార్లు షాపు పేరు మార్పిడి నిమిత్తం దరఖాస్తు చేసిన నాటికి గల లీజు కాలము ది.1-5-2010 నుండి ది.30-4-2013 వరకు నెలసరి అద్దె రూ.1195/-లు చొప్పున మ్యుటేషన్ ఫీజు పై విధముగా చెల్లించియున్నారు. సదరు షాపునకు 10/2010 వరకు అద్దె చెల్లించియున్నారు. ప్రస్తుతము శ్రీ మేకా శివప్రసాదరెడ్డి మరియు శ్రీ యం.శ్రీనివాసరెడ్డి గార్లు సదరు షాపు నందు వ్యాపారము చేయుచున్నారు. కనుక నగరపాలక సంస్థ రికార్డులలో హోల్‌సేల్ ఫ్లవర్ మార్కెట్టులోని షాపు నెం.76 ప్రస్తుత లీజుదారైన శ్రీ యం.డి.అప్సర్ బాషా (ఆసిఫ్ బాషా) గారి పేరు తొలగించి శ్రీ మేకా శివప్రసాదరెడ్డి మరియు శ్రీ యం. శ్రీనివాసరెడ్డి గార్ల పేరుతో మార్పు చేయు నిమిత్తం స్థాయీ సంఘము వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎన్.1-119782/2010).

4/87- శ్రీమతి కట్టా ఊర్మిళ వారి యొక్క దరఖాస్తు తేది:29-1-2010 నందు యన్.టి.ఆర్ షాపింగ్ కాంప్లెక్సులోని షాపు నెం.38 నందు తాను మరియు శ్రీ పి. రామకృష్ణ గారు కలసి జాయింటుగా వ్యాపారముచేయుచున్నామనియూ, కానీ శ్రీ పి.రామకృష్ణ గారు కొన్ని ఆర్థిక ఇబ్బందుల వలన వారు వ్యాపారము నుండి వైదొలగి సదరు షాపును తనకు దఖలు పరచినారనియూ కనుక నగరపాలక సంస్థ రికార్డులలో తన పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు. శ్రీ పి.రామకృష్ణ గారు వారి యొక్క దరఖాస్తు తేది. 29-1-2010 నందు సదరు షాపు నెం.38ను శ్రీమతి కట్టా ఊర్మిళ గారి పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.387 తేది:8-2-2001ననుసరించి శ్రీమతి కట్టా ఊర్మిళ గారు వారి పేరు మార్పు నిమిత్తము నెలసరి అద్దె రూ.3,544/-లు చొప్పున 1. మ్యూటేషను ఫీజుగా 18 నెలల అద్దె మరియు 6 నెలల సెక్యూరిటీ డిపాజిట్టు నిమిత్తం రూ.63,792/- + 21,264/- = 85,056/- లు డి.డి.నెం.687908 మరియు 687907 తేది:22-1-2010 (బి.ఏ.నెం.1847 మరియు 1848, తేది:10-2-2010). ద్వారా చెల్లించినారు 2.పార్టనర్ షిప్ డీడ్ 3. రిటైరింగ్ పార్టనర్ వద్ద నుండి అంగీకారపత్రమును యిచ్చియున్నారు.

దరఖాస్తుదారు శ్రీమతి కట్టా ఊర్మిళ గారు షాపు పేరు మార్పు నిమిత్తం దరఖాస్తు చేసిన నాటికి గల లీజుకాలము 25-8-2010 నుండి 28-4-2013 వరకు నెలసరి అద్దె రూ.3,544/-లు చొప్పున మ్యూటేషను ఫీజు పై విధముగా చెల్లించియున్నారు. సదరు షాపునకు 11/2010 వరకు అద్దె చెల్లించియున్నారు. ప్రస్తుతము శ్రీమతి కట్టా ఊర్మిళ సదరు షాపునందు వ్యాపారము చేయుచున్నారు. కనుక నగరపాలక సంస్థ రికార్డులలో యన్.టి.ఆర్ షాపింగ్ కాంప్లెక్సులోని షాపు నెం. 38 ప్రస్తుత లీజుదారైన శ్రీ పి.రామకృష్ణ గారి పేరు తొలగించి శ్రీమతి కట్టా ఊర్మిళ గారి పేరుతో మార్పు చేయు నిమిత్తం స్థాయీ సంఘము వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎన్2-104215 / 2010)

5/88- శ్రీ ఓలేటి సురేష్ వారి యొక్క దరఖాస్తు తేది:16-07-2010 నందు వస్త్రలత షాపింగ్ కాంప్లెక్సు షాపు నెం. 230B నందు తాను మరియు శ్రీమతి యం.విజయలక్ష్మి గారు కలసి జాయింటుగా వ్యాపారము చేయుచున్నామనియూ, కానీ శ్రీమతి యం.విజయలక్ష్మి గారు కొన్ని ఆర్థిక పరిస్థితుల వలన వారు వ్యాపారము నుండి వైదొలగి సదరు షాపును తనకు దఖలు పరచినారనియూ కనుక నగరపాలక సంస్థ రికార్డులలో తన పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు. శ్రీమతి యం.విజయలక్ష్మి గారు వారి యొక్క దరఖాస్తు తేది.16-07-2010 నందు సదరు షాపు నెం. 230B ను శ్రీ ఓలేటి సురేష్ గారి పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.387 తేది:8-2-2001 ననుసరించి శ్రీ ఓలేటి సురేష్ గారు వారి పేరు మార్పు నిమిత్తము నెలసరి అద్దె రూ.1423/-లు చొప్పున 1. మ్యూటేషను ఫీజుగా 18 నెలల అద్దె మరియు 6 నెలల సెక్యూరిటీ డిపాజిట్టు నిమిత్తం రూ.34,152/-లు డి.డి.నెంబరు.945806, తేది:12-7-2010 (బి.ఏ.నెంబరు.668, తేది:27-7-2010). ద్వారా చెల్లించినారు 2. పార్టనర్ షిప్ డీడ్ 3. రిటైరింగ్ పార్టనర్ వద్ద నుండి అంగీకారపత్రమును యిచ్చియున్నారు.

దరఖాస్తుదారు శ్రీ ఓలేటి సురేష్ గారు షాపు పేరు మార్పు నిమిత్తం దరఖాస్తు చేసిన నాటికి గల లీజుకాలము 1-4-2008 నుండి 31-3-2011 వరకు నెలసరి అద్దె రూ.1423/-లు చొప్పున మ్యూటేషను ఫీజు పై విధముగా చెల్లించియున్నారు. సదరు షాపునకు 11/2010 వరకు అద్దె చెల్లించియున్నారు. ప్రస్తుతము శ్రీ ఓలేటి సురేష్ గారు సదరు షాపునందు వ్యాపారము చేయుచున్నారు. కనుక నగరపాలక సంస్థ రికార్డులలో వస్త్రలత షాపింగ్ కాంప్లెక్సులోని షాపు నెం. 230B ప్రస్తుత లీజుదార్లైన శ్రీమతి విజయలక్ష్మి గారి పేరు తొలగించి శ్రీ ఓలేటి సురేష్ గారి పేరుతో మార్పు చేయు నిమిత్తం స్థాయీ సంఘము వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎన్5-138374 / 2010)

6/89- శ్రీ ఎన్. వెంకట్రావు వారి యొక్క దరఖాస్తు తేది:16-02-2010 నందు ఎ.యం.సి. షాపింగ్ కాంప్లెక్సులోని షాపు నెం.3 నందు తాను మరియు శ్రీ సి.హెచ్.జగన్ మోహన్‌రావు గారు కలసి జాయింటుగా వ్యాపారము చేయుచున్నామనియూ, కానీ శ్రీ సి.హెచ్.జగన్ మోహన రావు గారు అనారోగ్యం కారణముల వలన వారు వ్యాపారము నుండి వైదొలగి సదరు షాపును తనకు దఖలు పరచినారనియూ కనుక నగరపాలక సంస్థ రికార్డులలో తన పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు. శ్రీ సి.హెచ్.జగన్ మోహనరావు గారు వారి యొక్క దరఖాస్తు తేది.16-02-2010 నందు సదరు షాపు నెం.3ను శ్రీ ఎన్.వెంకట్రావు గారి పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.387 తేది:8-2-2001 ననుసరించి శ్రీ ఎన్.వెంకట్రావు గారు వారి పేరు మార్పు నిమిత్తము నెలసరి అద్దె రూ.14,610/-లు చొప్పున 1. మ్యూటేషను ఫీజుగా 18 నెలల అద్దె మరియు 6 నెలల సెక్యూరిటీ డిపాజిట్టు నిమిత్తం రూ.2,62,980/-లు + 87,660/- = రూ.3,50,640/-లు డి.డి. నెంబరు: 004714 మరియు 004713, తేది:10-2-2010న (బి.ఏ.నెంబరు.1858 & 1859, తేది:17-2-2010). ద్వారా చెల్లించినారు 2. పార్టనర్ షిప్ డీడ్ 3. రిటైరింగ్ పార్టనర్ వద్ద నుండి అంగీకార పత్రమును యిచ్చియున్నారు.

దరఖాస్తుదారు శ్రీ ఎన్.వెంకట్రావు గారు షాపు పేరు మార్పు నిమిత్తం దరఖాస్తు చేసిన నాటికి గల లీజు కాలము 1-9-2008 నుండి 31-8-2011 వరకు నెలసరి అద్దె రూ.14,610/-లు చొప్పున మ్యూటేషను ఫీజు పై విధముగా చెల్లించియున్నారు. సదరు షాపునకు 11/2010 వరకు అద్దె చెల్లించియున్నారు. ప్రస్తుతము శ్రీ ఎన్.వెంకట్రావు గారు సదరు షాపునందు వ్యాపారము చేయుచున్నారు. కనుక నగరపాలక సంస్థ రికార్డులలో A.M.C. కాంప్లెక్సులోని షాపు నెం. 3 ప్రస్తుత లీజుదారుడైన శ్రీ సి.హెచ్.జగన్ మోహన్ రావు గారి పేరు తొలగించి శ్రీ నాగోజు వెంకట్రావు, S/o.రాధా కృష్ణమూర్తి గారి పేరుతో మార్పు చేయు నిమిత్తం స్థాయీ సంఘము వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎన్.2-107382/2010)

7/90- విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యములో నిర్వహించుచున్న రాజీవ్ గాంధీ పార్కు, రాఘవయ్యా పార్కు మరియు అంబేద్కర్ పార్కుల యందు ప్రస్తుతము పిల్లలు ఆడుకొనుటకు సంబంధించిన ఆట వస్తువులు (రైడ్స్) ఏర్పాటు చేయబడిలేవు. కావున సదరు రాజీవ్ గాంధీ పార్కు, రాఘవయ్యా పార్కు మరియు అంబేద్కర్ పార్కుల యందు పిల్లలు ఆడుకొనుటకు Video Games

Zone కు సంబంధించి ఆట వస్తువులు (రైడ్స్) ఏర్పాటు చేయుటకు "ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్" (EOI) పిలిచి ఏజన్సీ ఫైనలైజ్‌చేసి శాఖాపరమైన చర్యలు తీసుకొనుటకు కమీషనరు గారికి అధికారము ఇవ్వవలసినదిగా కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఇ.ఇ.3-164946 / 10).

8/91- సర్కిల్-2 పరిధిలో నీటి సరఫరా, భూగర్భ మురుగు నీటి పారుదల సర్వీసులు మరియు ఫైర్ డిపార్టుమెంట్ నిర్వహణ కొరకు స్థాయీ సంఘము వారు రూ.49.80 లక్షలు స్థాయీ సంఘము తీర్మానము నెం.236, తేది.14-09-2010లో మంజూరు చేసియున్నారు. సదరు మంజూరు కాలము 30-11-2010తో ముగియుచున్నది.

సర్కిల్-2 పరిధిలో జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం. పథకంలో అనేక మంచినీటి రిజర్వాయర్లు పైపు లైన్లు, భూగర్భ మురుగునీటి పారుదల, పైపు లైన్లు ఏర్పాటు చేయడమైనది. ఈ రిజర్వాయర్ల నందు 3 షిఫ్టులలో సిబ్బందిని నియమించుటకు మరియు పైపులు రిపేరు చేయుటకు సిబ్బంది కావలసియున్నది. కావున సర్కిల్-2 పరిధిలోని మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల, ఫైర్ డిపార్టుమెంట్ నిర్వహణకు మరియు ఎక్సెల్ ప్లాంట్ నందు కాపలాదార్ల కొరకు ఈ క్రింది విధముగా కాంట్రాక్ట్ వర్కర్ల సేవలు అవసరమై ఉన్నది.

| క్రమ సంఖ్య | సర్కిల్ నెం. | పని వివరము | కాంట్రాక్టు లేబరు సంఖ్య | రేటు ప్రస్తుత SSR ప్రకారము | ఒక రోజుకు అగు మొత్తము |
|---|---|---|---|---|---|
| 1 | సర్కిల్-2 | వాటర్ సప్లై, యు.జి.డి. (స్కిల్డ్) | 15 | 361.20 | 5,418.00 |
| 2 | | వాటర్ సప్లై, యు.జి.డి.(సెమీ స్కిల్డ్) | 15 | 331.80 | 4,977.00 |
| 3 | | వాటర్ సప్లై, యు.జి.డి.(అన్-స్కిల్డ్) | 111 | 274.40 | 30,458.40 |
| 4 | | ఫైర్ డిపార్ట్‌మెంట్ (అన్ స్కిల్డ్) | 4 | 274.40 | 1,097.60 |
| 5 | | ఎక్సెల్ ప్లాంట్ (అన్ స్కిల్డ్) | 3 | 274.40 | 823.20 |
| మొత్తము | | | 148 | | 42,774.20 |

115 రోజులకు కావలసిన మొత్తము (రూ.42,774.20 x 115 రోజులు) = రూ.49,19,033.00
= రూ.49.19 లక్షలు

సర్కిల్-2 పరిధిలో నీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల, ఫైర్ డిపార్ట్‌మెంటు మరియు ఎక్సెల్ ప్లాంట్ నిర్వహణ కొరకు 118 నెం.ల మజ్దూర్లు, 15 నెం.ల స్కిల్డ్, 15 నెం.ల సెమీ స్కిల్డ్ కాంట్రాక్టు వర్కర్ల సేవలు వినియోగించుటకుగాను వారి వేతనములు ది.1-12-2010 నుండి 31-03-2011 వరకు 115 రోజులకు సుమారు రూ.49.19 లక్షలు వ్యయము అగును. సదరు సర్వీసులు నిర్వహణకు అగు వ్యయము రూ.49.19 లక్షలు మంజూరు చేయుటకు స్థాయీ సంఘము వారి ఆమోదము కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.E11-158185 / 2010).

9/92- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన యీ దిగువ పే అండ్ యూజ్ టాయిలెట్స్ నిర్వహణ కాంట్రాక్టు ముగియుచున్నందున, సదరు టాయిలెట్స్‌ను వినియోగించినందుకు ప్రజల నుండి నిర్ణీత రుసుము అనగా స్నానపు శాల వినియోగించినందుకు మనిషి ఒక్కింటికి రూ.3/-లు, మరుగుదొడ్డి ఉపయోగించినందుకు మనిషి ఒక్కింటికి రూ.2/-లు ఫీజును వసూలు చేసుకొని ఒక సంవత్సర కాలముపాటు నిర్వహణ చేసుకొనుటకుగాను టెండర్లను నగరపాలక సంస్థ మరుగుదొడ్లను శుభ్రంచేయు వివిధ స్వయం పొదుపు సహాయక సంఘాల సభ్యుల నుండి టెండర్లు పిలువటమైనది. ది.18-11-2010వ తేదీన వచ్చిన టెండర్లలో హెచ్చు మొత్తమును ఆఫరు చేసిన యీ దిగువ

టెండర్లను ఆమోదించు నిమిత్తం స్థాయీ సంఘము వారి ముందు ఉంచుతూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది.

| వ. నెం. | టాయిలెట్ కాంప్లెక్సు పేరు | ఎక్కువ మొత్తం ఆఫరు చేసిన టెండరుదారుని పేరు | ఆఫరు చేసిన మొత్తం రూ. |
|---|---|---|---|
| 1 | సర్కిల్-3 ఆఫీసు | ఏకలవ్య మహిళా డ్వాక్వా గ్రూపు | 1,80,000 |
| 2 | హోల్‌సేల్ పూల మార్కెట్టు | | 2,10,000 |

(ఆర్.సి.ఎఫ్.13-163168/2010)

10/93 - ది.27-9-2010 తేదీ గల శ్రీ టి.సుధాకర్ గారి అర్జీ నందు పాత కాళేశ్వరరావు మార్కెట్ సౌత్ బ్లాక్ మొదటి అంతస్థులో గల షాపు నెం.SB.40,41,42,43,44A,44B మరియు 45 షాపులు ఖాళీగా ఉన్నందున మొత్తము 7 షాపులు తీసుకొని భోజనం హోటల్ పెట్టుకొని వ్యాపారము చేసుకొనుటకు గాను సదరు 7 షాపులకు ఆఫీసు వారు నిర్ణయించిన ప్రకారము గుడ్‌విల్ మరియు సెక్యూరిటీ డిపాజిట్లు చెల్లించగలమని తెలియజేయుచూ, సదరు షాపులకు నీటిసరఫరా మరియు మరుగుదొడ్ల ఏర్పాటు చేసుకొనుటకు అనుమతి మంజూరు చేయవలసినదిగా కోరినారు.

పాత కాళేశ్వరరావు మార్కెట్ లోని SB.40,41,42,43,44A,44B మరియు 45 షాపులు గత 5 సంవత్సరముల నుండి ఖాళీగా ఉండి ప్రతి రెండు నెలలకు ఒక పర్యాయము టెండర్లు పిలిచినప్పటికిని ఎవరునూ పాల్గొని యుండలేదు. 2010 సంవత్సరములో జూలై మరియు ఆగస్టు నెలలలో పై షాపులకు టెండర్లు పిలిచిననూ ఎవరునూ పాల్గొనియుండలేదు. పై ఒక్కొక్క షాపునకు గుడ్‌విల్ రూ.25,000/-లుగా కలదు. ప్రతి షాపునకు అద్దె మరియు విస్తీర్ణము ఈ క్రింది విధముగా కలవు.

| షాపు నెం. | నెలసరి అద్దె రూ. | షాపు విస్తీర్ణము చ.అ.లలో |
|---|---|---|
| SB.40 | 4,508 | 644 |
| SB.42 | 4,508 | |
| SB.41 | 1,960 | 280 |
| SB.43 | 1,960 | |
| SB.45 | 1,960 | |
| SB.44A | 2,254 | 322 |
| SB.40B | 2,275 | 325 |
| | 19,425 | |

గత 5 సం.ముల నుండి పై తెలిపిన 7 షాపులు ఖాళీగా వుండుట వలన అద్దె రూపంలో రూ.11,65,000/-లు నగరపాలక సంస్థకు నష్టము వాటిల్లినది.

కావున అర్జీదారుడు కోరిన విధముగా 7 షాపులను కేటాయించుటకు ఒక్కొక్క షాపుకు రూ.25,000/-లు చొప్పున 7 షాపులకు రూ.1,75,000/-లు గుడ్‌విల్ గాను, నెలసరి అద్దె రూ.25,000/-లు నిర్ణయించి 6 నెలల అద్దె రూ.1,50,000/-లు సెక్యూరిటీ డిపాజిట్టుగాను వసూలు చేసి పైన పేర్కొన్న 7 షాపులను శ్రీ టి.సుధాకర్ గారికి కేటాయించు విషయములో తగు నిర్ణయము తీసుకొనుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచగా తీర్మానము నెం.36, తేది:24-11-2010 నందు సదరు రేట్లపై పేపరు ప్రకటన చేసిన పిదప తిరిగి ఆమోదము కొరకు వుంచవలసినదిగా కోరుతూ తీర్మానించియున్నారు.

స్థాయీ సంఘము వారి తీర్మానము నెం36,తేది:24-11-2010 ప్రకారము, పాత కాళేశ్వరరావు జనరల్ మార్కెట్ సౌత్ బ్లాక్ నందు ఖాళీగా యున్న (7 షాపులకు కలిపి) (SB-40,41,42,43,44A,44B & 45) షాపులను టెండరు-కం-ఓపెన్ ఆక్షను నోటీసు ది.7-12-2010 తేదీన వార్త దినపత్రికలో ప్రచురించడమైనది. సదరు ప్రకటన ప్రకారము ది.15-12-2010న సాయంత్రము గం.4.00లకు ఎస్టేట్ ఆఫీసరు i/c., గారి సమక్షమున బహిరంగ వేలము నిర్వహించబడినది. బహిరంగ వేలము గుడ్‌విల్‌పై నిర్వహించబడినది. టెండరుదారులు సీల్డుటెండర్ల నందు ఆఫరు చేసిన మొత్తము మరియు వారి

వివరములు ఈ క్రింది స్టేట్‌మెంట్ నందు చూపడమైనది.

| S. No. | Shop No. | Shops Extent in Sq.Ft. | Rent per month | Name of the highest bidder Sarvasri: | Good will fixed by the office Rs. | Good will offered in tender schedule Rs. | Good will offered in Open Auction Rs. |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 7 shops (SB-40,41,42, 43,44A,44B,45) | 2,775 | 25,000 | Thota Sudhakar | 1,75,000 | 1,76,000 | 1,80,000/- |
| 2 | 7 shops (SB-40,41,42, 43,44A,44B,45) | 2,775 | 25,000 | Vinjamuri Venkateswara Rao | 1,75,000 | 1,75,000 | 1,79,000/- |

పై తెల్పిన స్టేట్‌మెంటు ప్రకారము శ్రీ తోట సుధాకర్ S/o.రామకృష్ణరావు గారు ఓపెన్ ఆక్షన్ నందు హెచ్చు గుడ్ విల్ మొత్తము రూ.1,80,000/-లు ఆఫరు చేసినందున నెలకు అద్దె రూ.25,000/-లు చొప్పున చెల్లించు పద్ధతిపై సదరు షాపులను స్వాధీనము చేసిన తేదీ నుండి 3 సంవత్సరముల కాలమునకు శ్రీ తోట సుధాకర్ గారికి లీజుకిచ్చుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కొరకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.(ఆర్.సి.ఎన్1-151855/2010).

11/94- ది.24-11-2010, నెం.40 గల స్థాయీ సంఘము వారి తీర్మానము నందు ఎలిజా రీడర్లు కొనుగోలుకు సంబంధించి రేట్లు వెరిఫికేషన్ రిపోర్టును కోరినారు. అందుపై సదరు ఎలిజా రీడర్లను రోటరీ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు వారు కొనుగోలు చేసినారని, వారు కొనుగోలు చేసిన విలువను తెలుపు బిల్లులను రోటరీ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు వారి నుండి తెప్పించుట జరిగినది. సదరు బిల్లు నకలును యిందుతో జతపరచటమైనది. రోటరీ బ్లడ్ బ్యాంకు వారు ఒక్కొక్క ఎలిజా రీడరు మరియు వాషర్ యూనిట్ ఒక్కింటిని రూ.2,02,800/-లకు కొనుగోలు చేసినారు. వారి రేటు మరియు విజయవాడ నగరపాలక సంస్థ కొనుగోలు చేసిన రేటు ఒక్కటే అయివున్నది. సదరు ఎలిజా రీడరును కొనుగోలు చేసినప్పుడు డాక్టరు ఎమ్.శాస్త్రి, అదనపు డి.ఎమ్.హెచ్.ఓ / జిల్లా లెప్రసి ఆఫీసరును రేటు విషయమై సంప్రదించి కొనుగోలు చేయడమైనది. మొత్తము 2 ఎలిజా రీడర్లు ఒక్కింటికి రూ.2,02,800/-లు చొప్పున మొత్తం రూ.4,05,600/-లు మరియు అందుకు అవసరమైన కిట్టు ఒక్కింటిని రూ.12,500/-లు చొప్పున 2 కిట్టులను రూ.25,000/-లకు అనగా పై ఐటమ్‌లు మొత్తమును రూ.4,30,600/-లకు కొనుగోలు చేయుట జరిగినది.

విజయవాడ నగరములో వ్యాపించిన జ్వరాల తీవ్రత దృష్ట్యా అర్బన్ హెల్త్ సెంటర్లు మరియు మెటర్నిటి హోమ్‌లందు మెడికల్ క్యాంపులు నిర్వహించుట జరిగినదనియూ, సదరు క్యాంపులకు అవసరమైన మందులు మరియు వ్యాధి నిర్ధారణకు అవసరమైన లేబరేటరీ ఎక్విప్‌మెంటులను టెంటరు ద్వారా కొనుగోలు చేయుటకు వ్యవధి లేనందున మరియు మందులు అత్యవసరమైనందున కొటేషన్లు ద్వారా కొనుగోలు చేయుట జరిగినది.

హెల్త్ ఎమర్జన్సీ దృష్ట్యా ఆఫీసు వారిచే కొటేషన్ల పద్ధతిలో యీ దిగువ ఐటమ్‌లను కొనుగోలు చేయుటకు ఆఫీసు వారిచే తీసుకోబడిన చర్యలను రాటిఫై చేయవలసినదిగా స్థాయీ సంఘము వారిని కోరటమైనది మరియు సదరు వ్యయమును 2010-2011 బడ్జెట్‌నందు కోడ్ నెం.230-20-02 నందు కేటాయించబడిన రూ.48.00 లక్షల నుండి భరించవచ్చును.

| ఐటమ్ పేరు | విలువ రూ. | కొనుగోలు చేయబడిన సంస్థ పేరు |
|---|---|---|
| ఎలిజా టెస్ట్ రీడర్స్ అండ్ కిట్స్ | 4,30,600/- | శ్రీ ఎజెన్సీస్, హైదరాబాద్ |
| ల్యాబ్ ఎక్విప్‌మెంట్ మరియు రాపిడ్ టెస్ట్ కిట్స్ | 9,42,185/- | పి.ఎ.ఎస్.మెడికల్ అండ్ ఎక్విప్‌మెంట్ డయాగ్నస్టిక్స్ |
| మందులు | 4,99,731/- | నవదీప్ ఫార్మా |

(Rc.F1-148526/2010)

12/95- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-3 పరిధిలో గల బస్ రూట్ నెం.5 రోడ్డు సున్నపు బట్టీల సెంటర్ నుండి పాలిటెక్నిక్ కాలేజి N.H.5 సర్వీసు రోడ్డు వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనుల వలన పూర్తిగా పాడైపోయినది. మరియు రోడ్డులో సగ భాగము కనీసము ద్విచక్ర వాహనములు మరియు పాదచారులు నడచుటకు కూడా పనికిరాని స్థితిలో వున్నది. కావున సదరు రోడ్డు పునర్నిర్మాణమునకు రూ.49.80 లక్షలకు అంచనాలు తయారు చేయటమైనది. ఈ అంచనా మొత్తమునకు బడ్జెట్ ఎస్టిమేట్ 2010-2011, స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.1/344, ది.03-03-10 యందు "లింకు రోడ్డు, పారలల్ రోడ్డు, స్లిప్ రోడ్డు మరియు బి.టి. రోడ్ల నిర్మాణము క్రింద రూ.905.00 లక్షలు (04 A) క్యాపిటల్ ఖర్చు, పేజి నెం.66)" ప్రొవిజను ఆమోదము పొందియున్నది.

కావున బస్ రూట్ నెం.5 రోడ్డు సున్నపు బట్టీల సెంటర్ నుండి పాలిటెక్నిక్ కాలేజి N.H.5 సర్వీసు రోడ్డు వరకు వేయుటకు తయారు చేయబడిన అంచనాలు రూ.49,80,000/-లను ఆమోదించుటకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.EE3-158571/2010)

13/96- ఇటీవల నగరములో వ్యాప్తి చెందిన జ్వరాల నియంత్రణకు విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన కొత్తపేట, రాజీవ్ నగర్ హాస్పిటల్స్‌లో పనిచేసిన మెడికల్ ఆఫీసర్స్, స్టాఫ్ నర్సులు మొదలైన సిబ్బందికి, 22 అర్బన్ హెల్త్ సెంటర్లలో పనిచేసిన సిబ్బందికి మరియు మలేరియా విభాగముల యందు అహర్నిశలు పనిచేసిన సిబ్బంది ఈ దిగువ చూపిన విధముగా ఇన్‌సెంటీవ్ నగదు బహుమతి (ప్రోత్సాహక నగదు) మంజూరు చేయవలసినదిగా స్థాయీ సంఘము వారిని కోరటమైనది.

| సిబ్బంది | సంఖ్య | ఒక్కొక్కరికి రూ. | మొత్తం రూ. |
|---|---|---|---|
| మెడికల్ ఆఫీసర్స్ | 2 | 2000/- | 4000/- |
| స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్స్ | 6 | 1000/- | 6000/- |
| ల్యాబ్ అసిస్టెంట్స్, స్వీపర్లు, యితరులు | 22 | 500/- | 11000/- |
| అర్బన్ హెల్త్ సెంటర్ల మెడికల్ ఆఫీసర్స్ | 22 | 2000/- | 44000/- |
| మెడికల్ ఆఫీసర్స్ ఎ.ఎన్.ఎమ్.లు | 44 | 1000/- | 44000/- |
| అర్బన్ హెల్త్ సెంటర్ల కమ్యూనిటీ ఆర్గనైజర్లు | 22 | 700/- | 15400/- |
| అర్బన్ హెల్త్ సెంటర్ల సహాయక సిబ్బంది | 44 | 500/- | 22000/- |
| మలేరియా శానిటరీ యిన్‌స్పెక్టర్లు | 5 | 1000/- | 5000/- |
| మలేరియా విభాగములోని శానిటరీ మేస్త్రీలు మరియు వర్కర్లు | 282 | 500/- | 1,41,000/- |
| | | **మొత్తము :** | **2,92,400/-** |

పై సిబ్బందికి ప్రోత్సాహక నగదు బహుమతి చెల్లించుటకు రూ.2,92,400/-లు అగుననియూ, 2010-2011 బడ్జెట్ నందు రూ.50,000/-లు మాత్రమే కేటాయించబడినందున, మిగిలిన మొత్తం రూ.2,42,400/-లు రివైజ్డు బడ్జెట్ నందు చూపబడినదనియూ, పై మొత్తమును మంజూరు చేయవలసినదిగా స్థాయీ సంఘము వారిని కోరుతూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎఫ్.1-155914).

14/97- విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్య శాఖలో పట్టణ ఆరోగ్య కేంద్రమునందు, మాతా శిశు సంరక్షణ కేంద్రము లందు మరియు ఆసుపత్రులందు పనిచేయుచున్న వైద్యులు మరియు పారా మెడికల్ సిబ్బంది వారి నెలసరి వేతనములు బహు స్వల్పమైనందున పెంచమని పలుమార్లు స్థాయి సంఘము సమావేశమునకు మరియు సాధారణ సమావేశమునందు చర్చించుట మరియు ఆమోదించుట జరిగినది. దాని ఫలితముగా పట్టణ ఆరోగ్య కేంద్రములందు పనిచేయుచున్న వైద్యులకు మరియు పారా మెడికల్ సిబ్బందికి క్రింది చూపిన విధముగా నెలసరి జీతములు పెంచుట జరిగినది.

ప్రభుత్వము జీ.ఓ.యం.ఎస్. నెం.94 (హెచ్.యం.& ఎఫ్.డబ్ల్యు డిపార్టుమెంటు) - యస్.సి.ఆర్ నెం.6, తేది. 27-10-2010

| సిబ్బంది | ప్రస్తుత పారితోషికము | పెంచిన పారితోషికము | ప్రభుత్వ ఉత్తర్వులు |
|---|---|---|---|
| మెడికల్ ఆఫీసర్ -1 | 6,000 | 20,000 | జీ.ఓ.యం.ఎస్. నెం.94 తేది. 28-4-2010, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, హెల్త్, మెడికల్ & ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్టుమెంటు |
| ఎ.ఎన్.యం-2 | 3,000 | 4,500 | |
| సి.ఓ | 2,500 | 4,000 | |
| అసిస్టెంటు స్టాఫ్ -2 | 1,500 | 3,000 | |
| ల్యాబ్ టెక్నిషియన్ | -- | 5,500 | |

పట్టణ ఆరోగ్య కేంద్ర సిబ్బంది మాత్రమే కాకుండా మాతా శిశు సంరక్షణ కేంద్రములో మరియు ఆసుపత్రిలో పనిచేయుచున్న వైద్యులు మరియు పారా మెడికల్ సిబ్బంది వేతనములు కూడా పై జీ.ఓలను అనుసరించి పెంపుదల చేయవలసిన ఆవశ్యకత ఈ క్రింది పట్టికలో చూపిన విధముగా ఉన్నది.

| సిబ్బంది | ప్రస్తుత పారితోషికము | పెంచిన పారితోషికము | ప్రభుత్వ ఉత్తర్వులు |
|---|---|---|---|
| మెడికల్ ఆఫీసర్ - 1 | 10,000<br>20,000 | 20,000 | జీ.ఒ.యం.ఎస్ నెం.217 తేది.26-2-2001, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, హెల్త్, మెడికల్ & ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్టుమెంటు |
| ఉమెన్ అసిస్టెంటు సర్జన్ -2 | 16,000 | | |
| డెన్‌టిస్ట్సు | 4,500<br>7,000 | 7,000 | డి.ఓ లెటర్ నెం.699/ PO-NRHM/2008, తేది.19-6-2009 కమీషనరు, ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్టుమెంటు |
| స్టాఫ్ నర్సు | 3,500 | 6,700 | |
| ల్యాబ్ అటెండెంట్స్ | 2,000 | 3,900 | |
| థియేటర్ అసిస్టెంటు | 2,000 | 3,900 | |
| ఆయా | 2,000 | 3,900 | |
| హెల్త్ అసిస్టెంటు | 3,000 | 5,200 | |
| ల్యాబ్ టెక్నీషియన్ | 4,000 | 5,500 | |

2010 - 2011 సంవత్సరమునకు గాను తయారు చేయబడిన బడ్జెట్ నందు పెరిగిన వేతనముల ఖర్చుకు అసరమైన నిధులు పొందు పరచుట జరిగినది. అందువలన మాతా శిశు సంరక్షణ కేంద్రములందు మరియు ఆసుపత్రులయందు కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుచున్న సిబ్బంది వేతనములు పెంచుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరడమైనది. (ఆర్.సి.ఎఫ్.1-13754 / 2001)

15/98- విజయవాడ నగరపాలక సంస్థ ద్వారా విజయవాడ నగరములో పట్టణ పేదరిక నిర్మూలన నిమిత్తము ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారు ది.6-4-2007వ తేదీన జారీ చేసిన జి.ఓ.యం.యస్. నెం.414 ద్వారా మునిసిపల్ ఏరియాలలో పట్టణ పేదరిక నిర్మూలన మిషన్ ఇందిరా కాంత్రి పథము (IKP) అర్బన్ ఏర్పాటు చేయడమైనది.

విజయవాడ నగరములో పట్టణ పేదరికమును నిర్మూలన నిమిత్తము ఇందిరా క్రాంతి పథము (IKP) అర్బన్ అమలుపరచుటలో భాగముగా స్వయం సహాయక సంఘాలను బలపర్చుటకు మరియు ఇతర ప్రభుత్వ వెల్ఫేర్ కార్యక్రమములను అమలుపరచుటకు అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ (యు.సి.డి) విభాగము నందు తాత్కాలిక కాంట్రాక్టు పద్ధతిలో నెలకు గౌరవ వేతనము రూ.5000 + 500 FTA మొత్తం రూ.5500/- చెల్లించు పద్ధతిపై 11 నెలల కాలమునకు 11 మంది కమ్యూనిటీ ఆర్గనైజర్లను కృష్ణా జిల్లా సమాఖ్య వారు విజయవాడ నగరపాలక సంస్థ నందు పనిచేయుటకు పంపియున్నారు. సదరు 11 మంది కమ్యూనిటీ ఆర్గనైజర్స్ ది.18-7-2009 నుండి పనిచేయుచున్నారు. అందులో ఒక కమ్యూనిటీ ఆర్గనైజర్ రాజీనామా చేసియున్నారు. మరియు ఒక సీనియర్ సోషల్ వర్కరు పదవీ విరమణ చేసియున్నారు. అందుపై రెండు పోస్టులు ఖాళీయున్నందున

కృష్ణా జిల్లా సమాఖ్య వారు పంపిన అభ్యర్థులలో ఈ క్రింది తెల్పిన యిద్దరు అభ్యర్థులతో పై ఖాళీ పూరించుట జరిగినది.

| వ. నెం. | కమ్యూనిటీ ఆర్గనైజరు పేరు | విధులలో చేరిన తేది | గౌరవ వేతనం |
|---|---|---|---|
| 1 | కె. రామారావు | 1-11-2010 | 5000+500 FTA |
| 2 | కె. శ్రీనివాసరావు | 1-11-2010 | 5000+500 FTA |

పై తెల్పిన ఇద్దరు కమ్యూనిటీ ఆర్గనైజర్స్ పై తెల్పిన తేదీల నుండి విధులు నిర్వహించుచున్నారు. పై తెలిపిన ఇద్దరు కమ్యూనిటీ ఆర్గనైజర్ల సేవలను ది.1-11-2010 నుండి 11 నెలల కాలముపాటు ఉపయోగించుకొనుచూ గౌరవ వేతనము కృష్ణా జిల్లా సమాఖ్య ద్వారా ఈ దిగువ తెలిపిన విధముగా చెల్లించవలసియున్నది.

5000 + 500 FTA x 11 నెలలు x 2 కమ్యూనిటీ ఆర్గనైజర్లు = రూ.1,21,000/-

కనుక పై తెల్పిన ఇద్దరు కమ్యూనిటీ ఆర్గనైజర్సును విధులలో చేర్చుకొనిన ఆఫీసు వారి చర్యలను రాట్పై చేయుటకు మరియు 11 నెలలకు బడ్జెట్ మొత్తం రూ.1,21,000/-లు నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి జిల్లా సమాఖ్య వారికి పై పేర్కొనిన ఇద్దరి గౌరవ వేతనము చెల్లించు నిమిత్తం పంపుటకు ఆమోదము నిమిత్తము స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.యు2-137147/09).

16/99- విజయవాడ నగరపాలక సంస్థ, 25వ వార్డు, అసెస్మెంటు నెం.24969B/21 (న్యూ నెం.555161) గల ఆస్థిదారు అయిన శ్రీ రామిశెట్టి నరేంద్రబాబు, S/o. రామమూర్తి గారు తాను మాజీ సైనికోద్యోగి అయివున్నందున ప్రభుత్వం వారి ఉత్తర్వుల ప్రకారము ఆస్థి పన్ను మినహాయింపు యివ్వవలసినదిగా కోరుచూ అర్జీదాఖలు చేసియున్నారు.

సదరు అర్జీపై విచారణ జరపగా శ్రీ రామిశెట్టి నరేంద్రబాబు, S/o. రామమూర్తి గారు మాజీ సైనికోద్యోగి స్వయముగా సదరు అసెస్మెంటు నెం.24969B/21 (న్యూ నెం.555161) గల ఇంటిలో తన కుటుంబముతో నివశించుచున్నట్లుగా తెలియచేసియున్నారు. అర్జీదారు శ్రీ రామిశెట్టి నరేంద్రబాబు గారు తనకు ఈ ఒక్క ఆస్థి మాత్రమే కలదని డిక్లరేషన్‌లో ధృవపరచినారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే జారీచేయబడిన జి.వో. యం.యస్. నెం.83 M.A. Dt.15-3-97 ప్రకారము మాజీ సైనికోద్యోగులకు, మరణించిన మాజీ సైనికుల భార్యలకు మరియు సర్వీసులో యున్న సైనికోద్యోగుల కుటుంబములకు వారే స్వయముగా నివశించుచున్న ఒక గృహమునకు మాత్రమే ఆస్థి పన్ను మినహాయించుటకు అవకాశము కలదు.

కావున సదరు ఆస్థి పన్ను అసెస్మెంటు నెం.24969B/21 (న్యూ నెం.555161) గల ఆస్థికి ది.1-10-2010 అర్ధ సంవత్సరము నుండి ఇంటి పన్ను రూ.1184/-లు మినహాయింపు ఇచ్చుటకు ఆఫీసు వారి సూచనను స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.
(Rc.A10-156003 / 10)

17/100- విజయవాడ నగరపాలక సంస్థ, 31వ వార్డు అసెస్మెంటు నెం.41823L (న్యూ నెం.615559) గల ఆస్థిదారు అయిన శ్రీమతి నెక్కంటి సీతాదేవి, W/o. సూర్యనారాయణ గారు తాను మాజీ సైనికోద్యోగి అయివున్నందున ప్రభుత్వం వారి ఉత్తర్వుల ప్రకారము ఆస్థి పన్ను మినహాయింపు యివ్వవలసినదిగా కోరుచూ అర్జీదాఖలు చేసియున్నారు.

సదరు అర్జీపై విచారణ జరుపగా శ్రీమతి నెక్కంటి సీతాదేవి, W/o. సూర్యనారాయణ గారు మాజీ సైనికోద్యోగి స్వయముగా సదరు అసెస్మెంటు నెం.41823L (న్యూ నెం.615559) గల ఇంటిలో తన కుటుంబముతో నివశించుచున్నట్లుగా తెలియచేసియున్నారు. అర్జీదారు శ్రీమతి నెక్కంటి సీతాదేవి, W/o.సూర్యనారాయణ గారు తనకు ఈ ఒక్క ఆస్థి మాత్రమే కలదని డిక్లరేషన్‌లో ధృవపరచినారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే జారీచేయబడిన జి.వో. యం.యస్. నెం.83 M.A. Dt.15-3-97 ప్రకారము మాజీ సైనికోద్యోగులకు, మరణించిన మాజీ సైనికుల భార్యలకు మరియు

సర్వీసులో యున్న సైనికోద్యోగుల కుటుంబములకు వారే స్వయముగా నివశించుచున్న ఒక గృహమునకు మాత్రమే ఆస్థి పన్ను మినహాయించుటకు అవకాశము కలదు.

కావున సదరు ఆస్థి పన్ను అసెస్మెంటు నెం.41823L (న్యూ నెం.615559) గల ఆస్థికి ది.1-10-2010 అర్ధ సంవత్సరము నుండి ఇంటి పన్ను రూ.788/-లు మినహాయింపు ఇచ్చుటకు ఆఫీసు వారి సూచనను స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.

(Rc.A10-155423 / 10)

18/101- విజయవాడ నగరపాలక సంస్థ, 31వ వార్డు అసెస్మెంటు నెం.41823N (న్యూ నెం.615561) గల ఆస్థిదారు అయిన శ్రీ షేక్ మస్తాన్, S/o. మహబూబ్ సాహెబ్ గారు తాను మాజీ సైనికోద్యోగి అయివున్నందున ప్రభుత్వం వారి ఉత్తర్వుల ప్రకారము ఆస్థి పన్ను మినహాయింపు యివ్వవలసినదిగా కోరుచూ అర్జీదాఖలు చేసియున్నారు.

సదరు అర్జీపై విచారణ జరపగా శ్రీ షేక్ మస్థాన్, S/o. మహబూబ్ సాహెబ్ గారు మాజీ సైనికోద్యోగి స్వయముగా సదరు అసెస్మెంటు నెం.41823N (న్యూ నెం.615561) గల ఇంటిలో తన కుటుంబముతో నివశించుచున్నట్లుగా తెలియచేసియున్నారు. అర్జీదారు శ్రీ షేక్ మస్థాన్, S/o. మహబూబ్ సాహెబ్ గారు ఈ ఒక్క ఆస్థి మాత్రమే కలదని డిక్లరేషన్‌లో ధృవపరచినారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే జారీచేయబడిన జి.వో. యం.యస్. నెం.83 M.A. Dt.15-3-97 ప్రకారము మాజీ సైనికోద్యోగులకు, మరణించిన మాజీ సైనికుల భార్యలకు మరియు సర్వీసులో యున్న సైనికోద్యోగుల కుటుంబములకు వారే స్వయముగా నివశించుచున్న ఒక గృహమునకు మాత్రమే ఆస్థి పన్ను మినహాయించుటకు అవకాశము కలదు.

కావున సదరు ఆస్థి పన్ను అసెస్మెంటు నెం.41823N (న్యూ నెం.615561) గల ఆస్థికి ది.1-10-2010 అర్ధ సంవత్సరము నుండి ఇంటి పన్ను రూ.1111/-లు మినహాయింపు ఇచ్చుటకు ఆఫీసు వారి సూచనను స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.

(Rc.A12-150484 / 10)

19/102- శ్రీ ఆర్.వెంకయ్య, వర్కు ఇన్స్పెక్టరు ది.9-08-2010న గల అర్జీ నందు తన కుమారునికి కంటి ఆపరేషన్ నిమిత్తము యన్.ఆర్.ఐ. జనరల్ హాస్పటల్, మంగళగిరి నందు ఇన్‌పేషెంటుగా ది.18-3-2010 నుండి 23-3-2010 వరకు హాస్పిటల్ నందు ట్రీట్‌మెంట్ చేయించుకొనినందున సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.21,272/-లు రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా, సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు వారి లేఖ Rc.No.2493.G6/10, Dt.30-10-2010 నందు శ్రీ ఆర్. వెంకయ్య, వర్కు ఇన్స్పెక్టరుకు మెడికల్ ఖర్చుల క్రింద నగరపాలక సంస్థ వారు మొత్తము రూ.11,801/-లను చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అడెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.ఓ. యం.యస్.నెం.74, హెచ్.యం. & F.W.(K1) డిపార్టుమెంటు, ది.15-3-2005; జి.ఓ. యం.యస్.నెం.180, హెచ్.యం. & F.W.(K1) డిపార్టుమెంటు, ది.11-5-2006; జి.ఓ. యం.యస్.నెం.105, హెచ్.యం. & F.W.(K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 ల ననుసరించి సిఫార్సు చేసినారు.

సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.11,801/-లను (పదకొండు వేల ఎనిమిది వందల ఒక్క రూపాయి మాత్రమే) మెడికల్ రియింబర్సుమెంట్ ఖర్చు క్రింద శ్రీ ఆర్.వెంకయ్య, వర్కు ఇన్స్పెక్టరు, నగరపాలక సంస్థ గారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(ఆర్.సి.సి5-142639 / 10).

20/103- శ్రీ సి.హెచ్.వీరయ్య, వర్క్ ఇన్స్పెక్టరు ది.22-09-2010న గల అర్జీ నందు తనకు మైల్డ్ యల్.వి. సిస్టోలిక్ డైస్ ఫంక్షన్ మరియు యాంజియోగ్రామ్ వైద్యము నిమిత్తము ప్రవీణ్ కార్డియాక్ సెంటర్, కస్తూరిబాయి పేట, విజయవాడ నందు ఇన్‌పేషెంటుగా ది.18-5-2010 నుండి 19-5-2010 వరకు ట్రీట్‌మెంటు చేయించుకొనినందున సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.9,853/-లు రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా, సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు వారి లేఖ Rc.No.5021/G6/T10, Dt.20-11-2010 నందు శ్రీ సి.హెచ్.వీరయ్య, వర్క్ ఇన్స్పెక్టరుకు మెడికల్ ఖర్చుల క్రింద నగరపాలక సంస్థ వారు మొత్తము రూ.8,796/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అడెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.ఓ. యం.యస్. నెం.74, హెచ్.యం. & F.W. (K1) డిపార్టుమెంటు, ది.15-3-2005; జి.ఓ. యం.యస్.నెం.180, హెచ్.యం. & F.W.(K1) డిపార్టుమెంటు, ది.11-5-2006; జి.ఓ. యం.యస్.నెం.105, హెచ్.యం. & F.W.(K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 ల ననుసరించి సిఫార్సు చేసినారు.

సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.8,796/-లను (ఎనిమిది వేల ఏడు వందల తొంబై ఆరు రూపాయిలు మాత్రమే) మెడికల్ రియింబర్సుమెంట్ ఖర్చు క్రింద శ్రీ సి.హెచ్.వీరయ్య, వర్క్ ఇన్స్పెక్టరు, నగరపాలక సంస్థ గారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(ఆర్.సి.సి5-147638 / 10).

21/104- శ్రీ బి.ఆర్.కె. ప్రసాద్, వర్క్ ఇన్స్పెక్టరు ది.23-10-2010న గల అర్జీ నందు తన తల్లి డయాబెటీస్ మెలిటస్ గ్రాస్ చికిత్స నిమిత్తము గ్లోబల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, విజయవాడ నందు ఇన్‌పేషెంటుగా ది.20-9-2010 నుండి 28-9-2010 వరకు హాస్పిటల్ నందు ట్రీట్‌మెంట్ చేయించుకొనినందున సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.10,274/-లు రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా, సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు వారి యొక్క లేఖ Rc.No.5022/G6/1/10, Dt.30-11-2010 నందు శ్రీ బి.ఆర్.కె. ప్రసాద్, వర్క్ ఇన్స్పెక్టరుకు మెడికల్ ఖర్చుల క్రింద నగరపాలక సంస్థ వారు చెల్లించవలసిన మొత్తము రూ.8,963/-లను చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అడెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.ఓ. యం.యస్.నెం.74, హెచ్.యం. & F.W.(K1) డిపార్టుమెంటు, ది.15-3-2005; జి.ఓ.యం.యస్. నెం.180, హెచ్.యం. & F.W.(K1) డిపార్టుమెంటు, ది.11-5-2006; జి.ఓ.యం.యస్. నెం.105, హెచ్.యం. & F.W.(K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 ల ననుసరించి సిఫార్సు చేసినారు.

సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.8,963/-లను (ఎనిమిది వేల తొమ్మిది వందల అరవై మూడు రూపాయిలు మాత్రమే) మెడికల్ రియింబర్సుమెంట్ ఖర్చు క్రింద శ్రీ బి.ఆర్.కె. ప్రసాద్, వర్క్ ఇన్స్పెక్టరు, నగరపాలక సంస్థ గారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(ఆర్.సి.సి5-155594 / 10).

22/105- శ్రీ యస్. శ్రీనివాసరావు, బిల్లు కలెక్టరు వారి కుమార్తె కుమారి యస్.జయశ్రీ వారికి Both Eye High myopia Treatment నిమిత్తము మాక్సివిజన్ లేజర్ సెంటర్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాదు నందు ది.15-5-2010 నుండి 15-5-2010 వరకు వైద్య ఖర్చులు రూ.18,712/-లు చెల్లించవలసినదిగా కోరుచూ ఒరిజినల్ రశీదులు ఆఫీసునకు సమర్పించినారు.

